తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
18 డిసెంబర్ 2025
పేజీలు : 8



## మల్టీ జోన్-1 ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజి)ను కలిసిన అర్.1  జీఎం లలిత్ కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
అర్.జి.1 ఏరియా జిఎం లలిత్ కుమార్  మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ను ఇల్లందు క్లబ్ నందు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.వారికి స్వాగతం తెలుపుతూ వారికి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. జీఎం వెంట ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి ఉన్నారు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే!

○ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం!

○ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు!

○ పెద్దపల్లి శాసనసభ్యులు  చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడుతలలో, జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం

## గ్రామ సర్పంచులు వీరే..

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 17 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలం లోని 24 గ్రామ పంచా యతీలు ఉండగా నాలుగు గ్రామ పంచాయతీలు (కాటేపల్లి తాండ- రవీందర్, కుబ్యా నాయక్ తాండ - గాయత్రి, పోచారం - బాలాజీ, తలాబ్ తాండ - సుమిత్ర) ఇది వరకే ఏకగ్రీవమయ్యాయి. కాగా మిగిలిన 20 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించగా మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ముందుగా వార్డు స్థానాలు లెక్కించి తర్వాత సర్పంచ్ ఫలితాలు వెల్లడించారు. ఎన్నికలలో గెలుపొందిన గ్రామ సర్పంచ్ ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి..







## ముస్తాబాద్ మండలంలో గెలిచిన సర్పంచ్‌లు

**ముస్తాబాద్ డిసెంబర్ 17 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. రామలక్ష్మణుల పల్లెలో కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య సర్పంచ్ అభ్యర్థిగా 34 ఓట్ల ఆధిక్యత, రాంరెడ్డి పల్లె సర్పంచ్ గా ఎర్రవెల్లి లక్ష్మీ వెంకట్రావు 27 ఓట్ల ఆధిక్యత, మొర్రాపూర్ సర్పంచ్ గా భూక్యరాజు నాయక్ 91 ఓట్ల ఆధిక్యత, గన్నవారిపల్లె సర్పంచ్ గా రేసు రఘు 113 ఓట్ల ఆధిక్యత, గూడూరు సర్పంచ్ చీటి సునీత వెంకట నరసింగారావు, తుర్కపల్లి సర్పంచ్ రోడ్డ భాగ్యమ్మ రెండు ఓట్ల ఆధిక్యత, గోపాలపల్లి సర్పంచిగా భూక్య సునీత 47 ఓట్ల అధికత, చిప్పలపల్లి సర్పంచ్ గా మాచెట్టి లక్ష్మణ్ 103 ఓట్ల ఆదిత్యతో, మొర్రాయిపల్లె సర్పంచిగా మెంగని శ్రీనివాసు 9 ఓట్ల ఆదిత్యతో, బంధనకల్ సర్పంచ్ గా చిగురు నరేష్, అవునూర్ సర్పంచ్ గా నక్క దాసరి రవి, వెంకట్రావు పల్లె సర్పంచ్ గా సురభి దశరథరావు, మద్దికుంట సర్పంచ్ గా దోనుకుల రాజ మల్లవ్వ 200 ఓట్లకు పైబడి ఆధిక్యతతో, తెర్లుమద్ది సర్పంచ్ గా బైతీ దుర్గమ్మ 85 ఓట్ల ఆదిత్యతో, పోతుగల్ సర్పంచ్ గా పెద్దిగారి యాదమ్మ, కొండాపూర్ సర్పంచ్ గా పెంద్యాల మైపాల్ రెడ్డి, మోహిని కుంట సర్పంచ్ గా రెండోసారి బిళ్లం మురళి 195 ఆధిక్యతతో, గూడెం గ్రామ సర్పంచిగా తాటిపల్లి శంకర్ ఎన్నికైనారు.

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులకు ఘన సన్మానం



**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ను బుధవారం సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయం ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కు సేవ చేస్తూ మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించాలని కోరారు. సన్మాన గ్రహీతలు పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, కావేటి మల్లీశ్వరి ఉప సర్పంచ్, బేగంపేట గ్రామ ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, రత్నాపూర్ వార్డ్ సభ్యులు బత్తుల రాజమణి రమేష్,పన్నూరు చేతి సుధాకర్,కుంట విజయ్ కుమార్ కల్వల రఘుపతి, వైష్ణవి ,మోత్కురి స్వప్నల, మచ్చుపేట వార్డు సభ్యులు దుండే జ్యోతి రాణి రాజేందర్ లను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఉయ్యాల కుమారస్వామి, చారి, ఎన్ శ్రీనివాస్ రావు, గడం తిరుపతి యాదవ్, ఎలాంకి రామారావు, సత్రం సమ్మయ్య, మేకల మారుతి యాదవ్, ప్రేమ్ కుమార్,టి ప్రవీణ్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన రిటైర్డ్ ఐజి



**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ-పీవీ రావును రిటైర్డ్ ఐజి సుంకరి బాలకిషన్-శ్యామల ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో నివాసం ఉండే అతను, తన సొంత గ్రామం రత్నాపూర్ వచ్చిన సందర్భంగా సర్పంచ్‌ను శాలువా..పూలమాలతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి పూర్తిస్థాయిలో తన సహకారం అందిస్తానని అన్నారు. గ్రామాభివృద్ధికి,ప్రజలకు అండగ ఎప్పుడు ఉండాలని ఆయన సూచించారు.

### లద్నాపూర్ సర్పంచ్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



**మంథని, (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగిరి మండలం లద్నాపూర్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన వనం రామచంద్ర రావు ని బుధవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్ గౌడ్, ఆకుల సత్యం, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్‌జీ-1 ఏరియాలో వెల్‌బేబీ-షో..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో వెల్‌బేబీ షో పోటీలు నిర్వహించారు. పోటీలకు ఆర్‌జీ-1 ఉద్యోగుల బాలబాలికలను అందంగా ముస్తాబు చేసి తీసుకవచ్చారు. కార్యక్రమమానికి సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ ముఖ్యఅతిదిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్, డాక్టర్ ఎసియంవో అంబిక మాట్లాడారు. వెల్‌బేబీ-షో పోటీలలో ఆర్‌జీ-1 నుంచి 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాలలోపు బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ పోటీల ఎంపికలో పిల్లల వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు ఆకర్షనీయమైన వస్త్రదారణ, అందమైన ముఖ వర్చస్సు, పిల్లల బుడి బుడి అడుగుల సవ్వడి పరిగణలోకి తీసుకొని ఎంపిక చేయడం జరిగిందన్నారు. బేబీ కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సెన్స్ పోటీలను వివిధ నిర్వహించామన్నారు. ఎంపికయిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసియంవో అంబిక, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మద్దిలేటి పద్మ, సేవా సెక్రటరి బీనాసింగ్, సేవా జాయింట్ సెక్రటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, సంక్షేమ అధికారి శ్రీనివాస్, మాట్రీన్ నిర్మల, అధిక సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు



**గోదావరిఖని, జనంసాక్షి :** అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ఏసి) జె. అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు,యంత్రాలు, వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకొని ప్రారంభించిన పని అంతరాయం లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని, పూర్తి చేయని కాంట్రాక్టర్‌లకు నోటీసులు జారీ చేసి తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ గురువీర, ఇ.ఇ. పివి రామన్, ఎసిపి శ్రీహరి, టిపి ఎస్.నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**ముత్తారం డిసెంబర్17(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి చార్చి మధిరంలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా మంథని పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆత్మీయ ఆశీర్వాద ప్రార్థనలు చేశారు. అనంతరం మంథని నియోజకవర్గ అధ్యక్షుడు డేవిడ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిఒచిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా అయన మాట్లాడుతూ శాంతికి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్ పండుగ అని,భారతదేశం మతసామరస్యానికి ప్రతీకఅన్నారు. జీసస్ శాంతికి ప్రతిరూపమని అలాంటి వారి నుంచి అందరు తమకు చెడు చేసినా మంచిని పంచే తత్వా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు ఆరామల్ల దైవక ృపాకర్,చెరుకు సుదర్శన్, కాసిపేట ఎస్తేర్,మంథని నవీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## గూడూరు సర్పంచి సునీత గెలుపు



**ముస్తాబాద్ డిసెంబర్ 17( జనం సాక్షి )**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామ సర్పంచిగా చీటీ సునీత భారీ మెజార్టీతో గెలుపొందారు ఈ సందఠరేగా గ్రామంలో సంబరాలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు సంబరాలు నిర్వహించి మిఠాయిలు పరిచిపెట్టారు. ఈ సందఠరేగా సర్పంచ్ సున్నిత మాట్లాడుతూ గూడూరు గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించినందుకు వారికి ఎప్పటికీ నేను గ్రామంలో ఉండి సేవలందిస్తాను. ప్రత్యే క క ృతజ్ఞతలు తెలిపారు

### యాసంగి పంట పొలాలకు నీరు అందిస్తాం ఇరిగేషన్ ఈఈ రామయ్య



**మంథని, (జనంసాక్షి) :** యాసంగి పంట పొలాలకు నీటిని అందిస్తామని మంథని ఈఈ బాల రామయ్య తెలిపారు. ఈ నెలాఖరున పంట పొలాలకు నీటిని విడుదల చేస్తాము. పంట పొలాలకు ఏప్రిల్ వరకు నీటిని అందిస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందద్దని ఈఈ సూచించారు. నీటి విడుదలకు ఏఈ,జేఈలకు పలు సూచనలు ఇచ్చినట్లు ఈఈ తెలిపారు.

## శ్రీసమ్మక్క-సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ



**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్దిగాంచిన శ్రీసమ్మక్క-సారక్క జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణకు అందరు ముందుకు రావాలని ప్రపంచ పర్యావరణ పరిరక్షణ జాతీయ అధ్యక్షులు సీహెచ్.భద్ర కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారక్క జాతర జనవరి 28వ తేదీ నుంచి జరుగుతుందన్నారు. జాతరలో భక్తులు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, కవర్లను ఎవరూ వాడకూడదన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లు వాడితే జీవవైవిద్యం దెబ్బతింటుందన్నారు. విచ్చలవిడిగా కవర్లు, వాటర్ బాటిల్స్ వాడి పడేస్తే ఆవులు,గేదెలు తిని మృత్యువాతపడుతాయని భద్ర తెలిపారు. దాదాపు రెండున్నర కోట్ల మంది జాతరకు వస్తారని..రెండున్నర కోట్ల మంది ప్లాస్టిక్‌ను వాడితే జంపన్నవాగు మొత్తం కలుషితమవుతుందన్నారు. ప్లాస్టిక్‌ను భక్తులు ఎవరూ కూడా వాడరాదని భద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్, ఇ.శ్యాం, రమేశ్, మారుమూళ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్‌ను సందర్శించిన కమిటీ బృందం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్‌జీ-1 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల క్వార్టర్స్ గృహ శోభ పోటీలకు కమిటి బృందం దరఖాస్తు చేసుకున్న వారి క్వార్టర్స్‌ను సందర్శించారు. ప్రధానంగా ఇంటి ఆవరణలోని పరిసరాలు..అందమైన పూలమొక్కలు..పచ్చని లోగిలిని పరిగణలోకి తీసుకొని ఎంపిక చేశారు. ఎంపికయిన గృహాలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు డిజియం ఎన్విరాన్మెంట్ అధికారి వేణు, డిజియం (ఫారెస్ట్) కర్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే!

సాధించారని, బుధవారం రోజున జరుగుతున్న మూడోవ విడత ఎన్నికలలో 91 గ్రామ పంచాయతీ లకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీ లను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు



కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాచన పెల్లి గ్రామ సర్పంచ్‌గా పర్లపల్లి విజయ్ కుమార్..

**జమ్మికుంట, డిసెంబర్ 17 (జనంసాక్షి):**



జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పర్లపల్లి విజయ్ కుమార్ సుమారు 200 పైచిలుకు ఓట్ల మెజార్టీ తో సమీప సర్పంచ్అ భ్యర్థులపై ఘన విజయం సాధించారు. తన విజయానికి సహకారించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## తుర్కల మద్దికుంట సర్పంచ్ గా గోగు రాజయ్య యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు

**పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) :**

3వ విడతలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట సర్పంచ్ గా గోగు రాజయ్య యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి అభ్యర్థులు కోల అనిల్ యాదవ్, ముత్యాల రాజయ్య, ఎండి వాజిద్ ల పై విజయ సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దతు దారులు, గ్రామస్తులుఅభినందించారు. కాగా భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



## కమాన్ పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేసిన నాయకులకు అభినందనలు

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, (జనంసాక్షి) :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కమాన్ పుర్ సర్పంచ్ గా విజయం సాధించిన రంగు సత్యనారాయణ గౌడ్ బుధవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ గా విజయం సాధించిన రంగు సత్యనారాయణ గౌడ్ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ శాలువాతో సన్మానించారు. వారితో పాటు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్, మల్యాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ సర్పంచ్ ను సన్మానించిన జూలపల్లి కాంగ్రెస్ నాయకులు

**మంథని, (జనంసాక్షి) :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ సర్పంచ్ గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ ను జూలపల్లి కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి తిరుపతి గౌడ్, గడ్డం బాపు గౌడ్, గడ్డం మధునయ్య లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## మండలంలో సర్పంచ్ అభ్యర్థుల విజయం

**సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) :**

మండలంలోని గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో కందునూరు పల్లి గ్రామ సర్పంచ్ గా చొప్పరి శైలజ, కొదురుపాక సర్పంచ్గా సట్టు ఉత్తమ కుమారి, భూపతిపూర్ సర్పంచ్గా పోచంపల్లి చిన్నయ్య, మంచిరామి సర్పంచ్ గా ఉప్పు లక్ష్మి, బొంతకుంటపల్లి సర్పంచ్ గా పోలాడి శ్రీ రంగారావు, సంబయపల్లి సర్పంచ్ గా గుడి కందుల భాగ్యలక్ష్మి, దేవునిపల్లి గ్రామ సర్పంచ్ గా అట్లకుమార్, చిన్న బొంకూర్ సర్పంచ్ గా అబ్బోజు కవిత, నరసయ్య పల్లి సర్పంచ్ గా జూపల్లి తిరుమలరావు నారాయణపూర్ సర్పంచ్ గా గుడుగుల సతీష్,విజయం సాధించారు.

## యఫ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక డిసెంబర్ 17( జనం సాక్షి)**

వీణవంక స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా వీణవంక మండల కేంద్రంలో యఫ్ టీవీ అధినేత సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రోజున ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు స్పందన

**రాయికల్ డిసెంబర్ 17(జనం సాక్షి)**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, మరియు వారి సతీమణి రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్పందన బిఆర్ఎస్ పార్టీని వదిలి బుధవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారాలతో జగిత్యాల నియోజకవర్గం లో చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధిని ఆకర్షితులై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పని పనిచేస్తానని తెలిపారు. వారి వెంట రాయికల్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ మోఖిద్ పాల్గొన్నారు.

